క్లుప్తంగా

ఘనంగా మండల ఆరాధనోత్సవం



ప్రత్యేక అలంకరణలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి

సింహాద్రిపురం : మండలంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం 41 రోజుల మండల ఆరాధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఆరాధనలో భాగంగా శ్రీమహాగణపతి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ధ్వజకలశ, నవగ్రహ, విగ్రహ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. బాలాజీశర్మ బృందంచే పూజలు చేపట్టారు. అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.

టీడీపీ కోడ్ ఉల్లంఘన



ద్విచక్ర వాహనానికి టీడీపీ ఎంపీ అభ్యర్థి స్టిక్కర్

పులివెందుల రూరల్ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను టీడీపీ నాయకులు ఏమాత్రం పట్టించుకోకుండా కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. పులివెందుల పట్టణంలో టీడీపీకి సంబంధించిన కార్యకర్తలు ద్విచక్ర వాహనాలకు కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి స్టిక్కర్లను అతికించుకుని ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. టీడీపీ కార్యకర్తలు కోడ్ ఉల్లంఘిస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నికల కోడ్ టీడీపీ వారికి వర్తించదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

చెలరేగుతున్న మంటలు



పెంజి అనంతపురం గ్రామ సమీపంలో చెలరేగుతున్న మంటలు

కొండాపురం : మండలంలోని పెంజి అనంతపురం గ్రామం ప్రాథమిక పాఠశాల సమీపంలో గండికోట జలాశయం వెనుకజలాలు తగ్గడంతో అక్కడున్న ఎండిన జంబు(గడ్డి)కి మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు అగ్గిపెట్టడంతో మంటలు చెలరేగాయి. సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలు అగ్గి మంటలు దగ్గరకు వస్తాయని ఆందోళన చెందుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన శ్రీనువాసులు

పెండ్లిమర్రి : మండలంలోని యాదవాపురం గ్రామానికి చెందిన ఆదిమూలం శ్రీనువాసులు(33) మంగళవారం కొత్తపల్లె గ్రామ సమీపంలోని పొలాల్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. శ్రీనువాసులు రోజుమాదిరిగా పొలం వద్దకు వెళ్లాడు. సాయంత్రం అయినా కూడా ఇంటికి రాకపోడవంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు రాగ అప్పటికై అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని కడప రూరల్ సీఐ నాగరాజు, ఎస్‌ఐ సునీల్‌కుమార్‌రెడ్డిలు పరిశీలించారు. మృతదేహానికి గాయాలు ఉండటంతో కుటుంబ సభ్యులు గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు అనిమెలలో ఎమ్మెల్యే ప్రచారం

వీరపునాయునిపల్లె : మండలంలోని అనిమెల గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

అందరి మంచి కోరే జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

వల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి మంచిని కోరే జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని, ఆయనను వరుసగా రెండవ సారి సీఎంగా చేసుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడదామని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లె గ్రామ పంచాయతీలోని పుష్పగిరి, మిట్టపల్లె, ఆదినిమ్మాయపల్లె, కొత్త గాలివారిపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారు రాజోలు వీరారెడ్డితో కలిసి మంగళవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలు వారికి అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి వైఎస్‌ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి వద్దే అందుతాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయిస్తాయని వివరించారు. అవ్వా తాతలు, వికలాంగులు, వితంతువులు ఇంటివద్దే పెన్షన్ తీసుకుంటే జగన్‌కు ఓట్లు వేస్తారనే కుట్రతో చంద్రబాబు నాయుడు దాన్ని కూడా అడ్డుకున్నాడని వివరించారు. పొరపాటున టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ గత చీకటి రోజులు తప్పవని గుర్తు చేశారు. దాన్ని గుర్తుంచుకుని అందరికీ మేలు చేసే జగన్ సారథ్యంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాగసుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి, మోహన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, శంకర్, సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్‌లు వెంకటసుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి,



కొత్త గాలివారిపల్లెలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల సలహాదారుడు రాజోలు వీరారెడ్డి

జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, గంగయ్య, నేతలు శివకుమార్, ఓబీ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, మస్తాన్, వెంకటసుబ్బారెడ్డి, అమర్‌నాథరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్, అవినాష్‌రెడ్డిలను గెలిపించండి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలను మళ్లీ గెలిపించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఆయన నగరిగుట్ట, రాముల దేవాలయం, అరబిందో స్కూల్, పార్నపల్లిరోడ్డులో ఇంటింటి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలే ఆయనను మళ్లీ సీఎంగా నిలుపుతాయన్నారు. రాష్ట్ర ప్రజలు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు మీ ఓటుతో పాటు ఇతరులతో కూడా జగనన్న సంక్షేమ పాలనను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించాలని అభ్యర్థించారు. నిరంతరాయంగా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునే బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లి కిశోర్, కౌన్సిలర్లు లక్ష్మీప్రసన్న, రంగనాథస్వామి, అంకాలమ్మ ఆలయ చైర్మన్‌లు సుధీకర్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, కోఆప్షన్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు మధు, కోడిరమణ, ఖాదర్‌వలి, నాగరాజు, మురళీ, ప్రశాంత్, శ్రీరాములు, పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి..

లింగాల : వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ప్రజలను కోరారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలన్నా తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్ అభిషేక్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని ఇప్పట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి పీవీ సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, వైస్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, గ్రామ నాయకులు సుధాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామనాథరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, అంకిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రామచంద్రుడు, గంగాధరరెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ రమేష్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

చక్రాయపేట : జగనన్నను ముఖ్యమంత్రిగా, అవినాష్‌రెడ్డిని ఎంపీగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి ప్రజలకు తెలిపారు. మంగళవారం మండలంలోని కల్లూరుపల్లె గ్రామంలోని కాట్లగంటివారిపల్లె, సురభి గ్రామంలోని కుప్పగుట్టపల్లెల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి జగనన్నను, అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. తెలుగుదేశానికి ఓట్లేస్తే అవ్వాతాతలు ముందులాగే సచివాలయాల వద్ద పడికాపులు కాయాల్సి వస్తుందన్నారు. అక్కచెల్లెమ్మలకు ఇచ్చే సంక్షేమ పథకాలు అన్నీ నిలిపివేస్తాడన్నారు. ఇందుకు నిదర్శనం గత ఎన్నికల్లో చంద్రబాబు రైతన్నలకు, అవ్వాతాతలకు, అక్కచెల్లెమ్మలకు చేసిన మోసమే నిదర్శనమన్నారు. ఈ విషయాన్ని అందరూ మరొక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు శేషారెడ్డి, సురేష్ రెడ్డి, సర్పంచులు పురుషోత్తంనాయక్, శ్రీనివాసులు, పాలఏకిరి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సభాపతి నాయుడు, మండల ఉపాధ్యక్షుడు గఫూర్, నేతలు మధుసూదన రెడ్డి, సూర్యప్రసాదరెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పులివెందులలో ఎన్నికల ప్రచారంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



లింగాలలో అవ్వను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



చక్రాయపేట : కుప్పగుట్టపల్లెలో మహిళలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్ కొండారెడ్డి

అవ్వా తాతలకు పెన్షన్ అందకుండా చేస్తున్నారు

జమ్మలమడుగు : రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులు అవ్వా, తాతలకు ఒకటో తేదీన వచ్చే పెన్షన్ ఇంటి వద్దకు అందకుండా చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గూడెంచెరువు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తాము చేసిన మ్యానిఫెస్టో ప్రకారం నవరత్నాల పథకాలు పూర్తి స్థాయిలో పార్టీలకు సంబంధంలేకుండా అర్హులై ఉంటే వారందరికి పథకాలను అందించామన్నారు. వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు ప్రజల ఖాతాలలో జమచేయమని దీనికి ఓటర్లు గమనించాలన్నారు. గతంలో పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తే తప్ప వారికి పథకాలు వచ్చెవి కావన్నారు. నేడు అలాంటి పరిస్థితి ఉందని ప్రజలు, ఓటర్ల మార్పును గమనించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకట రమణ, నాగేశ్వరరెడ్డి, పోచిరెడ్డి, బడిగించల చంద్రమౌళి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ఎం.కంబాలదిన్నె వాసులు

జమ్మలమడుగు : మైలవరం మండలం ఎం.కంబాలదిన్నె గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సోమనాథుడు, జట్టీలాజర్, రెజెంతుల రవికుమార్ లతోపాటు పలువురికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ బద్వేలు గౌస్‌లాజం, గ్రామ సర్పంచ్ చంద్ర, ఆంజనేయులు, వెంకటేష్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



గూడెంచెరువులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

పెండ్లిమర్రి : పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నందిమండలం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, మాజీ ఎంపీపీ అనురాధ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఇఫ్తాజర్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ డాక్టర్ శ్రీనితల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఏ విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. యువత ఓటును ఆయుధంగా మార్చుకుని పరిపాలన బాగుండాలంటే ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకూడదన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు వేసేందుకు అర్హులన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

వ్యాక్సినేషన్ ప్రయోజనాలను తెలియజేయండి

ఎర్రగుంట్ల : ప్రతి నెల నిర్వహించే ఇమ్యూనైజేషన్‌పై పిల్లలకు వేసే వ్యాక్సినేషన్‌పై అవగాహన, వాటి ప్రయోజనాలను తెలియజేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్‌కుమార్ తెలిపారు. మంగళవారం అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆయన ఆశావర్కర్లకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతినెల నిర్వహించి టార్గెట్ పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులకు, చిన్నపిల్లలకు ఇమ్యూనైజేషన్ ప్రాధాన్యత వివరించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ మునిరెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి రవిశంకర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతు అధికారి ఉమామహేశ్వర్‌కుమార్

విద్యార్థులకు రంజాన్ కానుకలు పంపిణీ

ఎర్రగుంట్ల : పట్టణంలోని రెండవ వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ముస్లీం పిల్లలకు గియాసుద్దీన్ బాబుఖాన్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారిచే రంజాన్ కానుకలను (ఆహార ధాన్యాలు) అందించారని మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

6న మండల సర్వసభ్య సమావేశం

కమలాపురం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఈనెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు ఎంపీపీ గండి భారతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు ఈ సమావేశానికి తప్పక హాజరై ప్రజా సమస్యల పట్ల చర్చించాలని ఆమె తెలిపారు. అలాగే అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల పరిధిలో జరిగిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆమె తెలిపారు.

నాటు సారా బెల్లం ఊట ధ్వంసం

కొండాపురం : మండలంలోని దొబ్బుడుపల్లె గ్రామ సమీపంలో మంగళవారం నాటు సారా తయారు చేసేందుకు ఉపయోగించే 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్‌ఐ జె.చంద్రశేఖర్ తెలిపారు.

అంగన్‌వాడీలకు ఒంటిపూట బడులు

పులివెందుల రూరల్ : అంగన్‌వాడీలకు రేపటి నుంచి ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని ఆమె ఆదేశాలిచ్చారు.

వైఎస్‌ఆర్‌సీపీలో భారీగా చేరికలు

వల్లూరు : వల్లూరులో మంగళవారం టీడీపీ నుంచి భారీగా వైఎస్‌ఆర్‌సీపీలోకి చేరికలు జరిగాయి. టీడీపీకి చెందిన మరియు తటస్థంగా వున్న 48 రజకుల కుటుంబాలు తామంతా వైఎస్‌ఆర్‌సీపీ వెంట వుంటామంటూ వైఎస్‌ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ మేరకు వారికి ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల సలహాదారుడు రాజోలు వీరారెడ్డి వైఎస్‌ఆర్‌సీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నేతలు అమర్‌నాథరెడ్డి, సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, బాల వీరారెడ్డి, విశ్వనాథరెడ్డి, బాలిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు సుబ్బరాయుడు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



పార్టీ కండువాలను కప్పి ఆహ్వానిస్తున్న ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ సీఎం జగనే కావాలి

చెన్నూరు : రాష్ట్రంలో తిరిగి సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులు రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం చెన్నూరు టౌన్ రాజుల కాలనీ, సరస్వతి నగర్, యానాదికాలనీ, లక్ష్మీనగర్‌లలో ఆయన కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని, ప్రతి కుటుంబంలో మేలు జరిగివుంటేనే మళ్ళీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, జీ ఎస్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, గణేష్‌రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్, టౌన్ కన్వీనర్ నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, నిత్యపూజ, సీతారాం, అన్నమయ్య, కృష్ణ, పండు, రామాంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి

సంక్షేమ పాలనకు అండగా నిలబడండి

సింహాద్రిపురం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలబడి మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించుకోవాలని వైఎస్ అవినాష్‌రెడ్డి బావమరిది, ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని జంగంరెడ్డిపల్లె, దేవతాపురం గ్రామాల్లో ఆయన మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, హరినాథ్‌రెడ్డి, పవన్‌చంద్రారెడ్డి, రిషికేశవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

చెన్నూరు : గ్రామీణ ప్రాంతాలలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సీఐ పార్థసారథి తెలిపారు. చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలోని(పార్కు నందు) ప్రజలకు ఆయన ఓటు హక్కుపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉంటే గ్రామానికి అతి సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే వీఆర్వోలు కూడా అందుబాటులో ఉంటారని వారు మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.

వలంటీర్ల రాజీనామా

పెద్దముడియం : మండలంలోని కొండసుంకేసుల గ్రామంలో పనిచేసే 11 మంది వలంటీర్లు మంగళవారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. రాజీనామ పత్రాలను ఎంపీడీవో లక్ష్మినరసింహ్మకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వలంటీర్లగా భాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. అయితే వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయవద్దని టీడీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో మనస్తాపంతో తమ ఉద్యోగాలకు రాజీనామ చేశామని ప్రకటించారు. కార్యక్రమంలో వలంటీర్లు గురుప్రసాద్, ఓబులేసు, వెంకటయ్య, శ్రీపువాసులు, సురేష్,గురుశేఖర్, హుస్సేన్ బాషా, దివ్య, నారాయణమ్మ, రఫి, గౌతమి పాల్గొన్నారు.

చక్రాయపేటలో.. నలుగురు

చక్రాయపేట : మండలంలోని సురభి 1 గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న నలుగురు వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. సురభి1 పరిధిలో ఉన్న ఏ.మిత్రఆనంద్, ఆర్.లోకేష్, వి.హరిప్రసాద్, కే.ఆనంద్ కుమార్‌లు తమ పదవులకు రాజీనామా చేసి అందుకు సంబంధించిన లేఖను చక్రాయపేట ఎంపీడీవో సోమశేఖర్‌కు అందజేశారు. తాము ఇంత కాలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలువతో వలంటీర్లుగా ఉంటూ ప్రజలకు సేవ చేసి ఎంతో సంతృప్తి చెందామన్నారు. ఈరోజు వలంటీరు పదవులకు రాజీనామా ఇచ్చామని ఇకపై స్వేచ్ఛగా జగనన్న కోసం వారియర్స్‌గా పనిచేస్తామన్నారు. ఆయనతో పాటు ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకు తీరేందుకు శాయశక్తులా కృషిచేస్తామన్నారు.

ఎర్రగుంట్లలో.. ఆరుగురు

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని 6 వార్డు సచివాలయంలో పనిచేస్తున్న 9 మంది వలంటీర్లు వారి పదవులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. ఈ రాజీనామా పత్రాలను వార్డు అడ్మిన్ సెక్రటరీ ప్రతారెడ్డితో కలసి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన వలంటీర్లు మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల గెలుపు కోసం స్టార్ క్యాంపెయినర్లుగా ఉండి ప్రజలకు మన ప్రాంతానికి చేసిన అభివృద్ధి గురించి వివరించాలనే ఉద్దేశంతో తమ రాజీనామాలు చేసినట్లు వారు తెలిపారు.



పెద్దముడియం : రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేస్తున్న వలంటీర్లు



చక్రాయపేటలో ఎంపీడీవో సోమశేఖర్‌కు ఇచ్చిన రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు



ఎర్రగుంట్లలో రాజీనామ పత్రాలను కమిషనర్ రామకృష్ణయ్యకు అందిస్తున్న వలంటీర్లు

వృద్ధుల ఉసురు చంద్రబాబుకు ఊరికే పోదు

పులివెందుల టౌన్ : ఎండలు ఎక్కువ అవడంతో ఫించన్‌దారులు సచివాలయాలకు ఫించన్ డబ్బుల కోసం వెళ్తూ కాకినాడ రూరల్‌లో వెంకట్రావు(70) మృతి చెందడం బాధకరమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తారీఖున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోడికూయక ముందే వలంటీర్ల ద్వారా ప్రతి నెల వృద్ధులకు, వికలాంగులకు పింఛన్‌లను పంపిణీ చేయించారు. చంద్రబాబునాయుడు తన రాజకీయ లబ్ధికోసం వలంటీర్లను పింఛన్ పంచేందుకు ఇళ్ల వద్దకు వెళ్లవద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల కమిషన్ వలంటీర్లు పింఛన్‌లను పంపిణీ చేయవద్దన్నారు. దీంతో పింఛన్ డబ్బుల కోసం వెంకట్రావు వెళ్లి అస్వస్థతకు గురై మృతి చెందాడు. ఈ పాపం చంద్రబాబుదేనన్నారు. వృద్ధులు, వికలాంగులు ఎలాంటి టెన్షన్ పెట్టుకోవద్దని మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమేనని మీ డబ్బులు మీ ఇంటి వద్దకే వలంటీర్లు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, రాష్ట్ర సివిల్‌సప్లై డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు కోడిరమణ తదితరులు పాల్గొన్నారు.